ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 137 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 26 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# కొండా సురేఖ, చినారెడ్డిలపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం



**నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు.. పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి**

**కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ.. పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి**

**కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు.. మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి**

**హైదరాబాద్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు ..మిగతా 2లో



## న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ

# భూ సేకరణ వేగవంతం

### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.






## కేంద్ర క్యాబినెట్ విస్తరణ..?

**పలు రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా మార్పులు**

**ఖాళీలను భర్తీ చేసే యోచనలో కమలదళం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉ న్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని ..మిగతా 2లో

## ట్రంప్ తీరుతో అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి



**ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ**

**ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు**

**చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల**

**వాషింగ్టన్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ ..మిగతా 2లో



# మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలి

**22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం.. బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్**

**హైదరాబాద్ ఆగస్ట్ 25 (ప్రభాత ఉదయం)**

మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో ఎందుకు బ్లాక చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా ..మిగతా 2లో



# కేంద్రంలో కొత్త తరానికి అవకాశం?



**యువతకు బాధ్యతలు అప్పగించి, వారికి పని చేసే అవకాశాన్ని కల్పించాలి**

**నేను చేయాలను కున్నంత కాలం పనిచేశాను,ప్రస్తుతం మునుపటిలా చేయ లేకపోతున్నా**

**బిజెపిలో కలకలం రేపుతున్న కేంద్రమంత్రి గడ్కరీ వ్యాఖ్యలు**


**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్ర మంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ ..మిగతా 2లో

# కొండా సురేఖ, చినారెడ్డిలపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం



తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ట్రంప్ తీరుతో అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

**మొదటి పేజీ తరువాయి...**

గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# కిలో షుగర్ రూ. 55.70 పైసలకు చేరిక

## నెలరోజుల్లో రూ. 7.52 పెరుగుదల

## దిగుమతిపై ఆంక్షలు.. టారిఫ్ రేట్ కోటాకు గడువు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**



దేశవ్యాప్తంగా చక్కెర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముడి చక్కెర దిగుమతికి సంబంధించిన నిబంధనలను సవరించింది. టారిఫ్ రేట్ కోటా కింద దిగుమతి చేసుకునే ముడి చక్కెరను దేశీయ మార్కెట్లోకి తీసుకురావడంలో ఇకపై సరుకు రవాణా ఆధారంగా గడువును నిర్ణయించనుంది. తాజా నిబంధనల ప్రకారం దిగుమతిదారులు బిల్ ఆఫ్ ఎంట్రీ దాఖలు చేసిన తేదీ నుంచి రెండు నెలల్లోపు ముడి చక్కెరను శుద్ధి చేసి, తెల్ల చక్కెరగా దేశీయ మార్కెట్లో విక్రయించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 10 లక్షల మెట్రిక్ టన్నుల ముడి చక్కెర టీఆర్ క్యూ దిగుమతులకు ఒక నిర్దిష్ట తుది గడువు ఉండేది. అక్టోబర్ 31, 2026లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా.. తాజాగా ఆ విధానాన్ని మార్చి, ప్రతి సరుకుకు ప్రత్యేకంగా రెండు నెలల కాలపరిమితిని నిర్ణయించింది. దిగుమతి చేసుకున్న ముడి చక్కెర ఎక్కువకాలం నిల్వ ఉండకుండా, వేగంగా శుద్ధి చేసి మార్కెట్లోకి తీసుకురావడమే ఈ మార్పు ఉద్దేశంగా కనిపిస్తోంది. చక్కెర ధరలు సామాన్యులపై అదనపు భారం మోపుతున్నాయి. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. జూలై 20న కిలో చక్కెర సగటు చిల్లర ధర రూ.48.18గా ఉండగా.. ఆగస్టు 20 నాటికి అది రూ.55.70కి చేరింది. అంటే కేవలం నెల రోజుల్లోనే కిలోకు రూ.7.52 పెరిగింది. శాతాల పరంగా చూస్తే ఇది సుమారు 15.6 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది.

**ఉత్పత్తి తగ్గడమే కారణమా?**

చక్కెర ధరల పెరుగుదలపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందిస్తూ.. చెరకు, చక్కెర ఉత్పత్తిపై ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఎల్‌నినో పరిస్థితులు చెరకు పంటను ప్రభావితం చేశాయని, భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతిన్నట్లు వివరించారు. దేశంలో ఏడాదికి సుమారు 28 మిలియన్ టన్నుల చక్కెర అవసరం ఉందని, ప్రస్తుతం దేశం వద్ద 20--25 లక్షల టన్నులకు పైగా అదనపు చక్కెర నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. దిగుమతి నిబంధనల్లో తాజా మార్పుతో ముడి చక్కెర వేగంగా శుద్ధి అయి మార్కెట్లోకి వస్తే.. సరఫరా పెరిగి ధరలపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. అయితే రానున్న రోజుల్లో చక్కెర ధరలు ఎలా మారతాయన్నది దేశీయ ఉత్పత్తి, దిగుమతులు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.



## శ్రీశైలం వడ్డెర సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన

# ఐదుగురు ఆత్మహత్య

**నంద్యాల, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

:శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్డడెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

# కేంద్ర క్యాబినెట్ విస్తరణ..?

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని సర్దుబాటు చేసేందుకు ఈ విస్తరణ దోహదపడవచ్చని భావిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వివిధ రాష్ట్రాల నుండి కొత్త నాయకులను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. పనితీరు ఆధారంగా కొంతమంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండవచ్చని, మరికొందరికి కొత్త అవకాశాలు దక్కవచ్చని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రక్రియకు సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమీషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22 ఎ కుట్ర వెనుక భారీ కమీషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమీషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ఎ జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తప చేసింది ప్రభుత్వం అయితే, దానిని సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో సామాన్యులు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని నిలదీశారు. 58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి స్పిం-రగ్ ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ఎలో చేర్చడం తుగ్లక చర్య కాక మరేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పిం-రగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, ఎ-లాట్‌కు రూ.30 వేలు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగా వాపోతున్నారని తెలిపారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అని తిప్పించుకుని, చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని బెదిరిస్తున్నారన్నారు. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను 22 ఎ లో పెట్టారని, దీనివల్ల రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్ కనెక్షన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్రంలో కొత్త తరానికి అవకాశం?

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలు, మంత్రిత్వ శాఖల్లో పనిభారాన్ని తగ్గించే వ్యూహంలో భాగంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రివర్గంలో గరిష్టంగా 81 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అందులో కొన్ని పదవులు ఖాళీగా ఉన్నాయి. యువతకు, మహిళలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పలువురు మంత్రులు బహుళ శాఖల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో, పనిభారాన్ని సర్దుబాటు చేసేందుకు ఈ విస్తరణ దోహదపడవచ్చని భావిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వివిధ రాష్ట్రాల నుండి కొత్త నాయకులను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. పనితీరు ఆధారంగా కొంతమంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండవచ్చని, మరికొందరికి కొత్త అవకాశాలు దక్కవచ్చని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రక్రియకు సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రెండు దశాబ్ధాల్లో ఇదే తక్కువ వర్షపాతం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

భారతీయ వ్యవసాయానికి జీవనాధారంగా భావించే నైరుతి రుతుపవనాలు ఈసారి తీవ్ర నిరాశను మిగిల్చేలా ఉన్నాయి! గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత బలహీనంగా ఈసారి రుతుపవనాలు ముగియనున్నట్లు వాతావరణ శాఖ వర్గాలు అంచనా వేశాయి. దీర్ఘకాలిక సగటుతో పోలిస్తే వర్షపాతం దాదాపు 15 శాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, 2009 తర్వాత ఇదే అత్యల్ప స్థాయి అని ఇద్దరు సీనియర్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన మన దేశంలో వ్యవసాయానికి వర్షాలే ప్రధాన ఆధారం. దేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 70శాతం ఈ రుతుపవనాల ద్వారానే వస్తుంది. వర్షాలు ఇలా తగ్గిపోతే పంట దిగుబడులు దెబ్బతినడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయం తగ్గి ఆర్థిక కష్టాలు చుట్టుముట్టే అవకాశం ఉంది.

**మరింత ఆందోళనకరంగా సెప్టెంబర్ !**

పంటలు చేతికి వచ్చే కీలకమైన సెప్టెంబర్ నెలలో తగినన్ని వర్షాలు కురవకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, కంది వంటి ఖరీఫ్ పంటల దిగుబడులు భారీగా పడిపోతాయి. అలాగే గోధుమ, ఆవాలు వంటి రబీ పంటలకు ఎంతో అవసరమైన నేలలోని తేమ కూడా తగ్గిపోతుంది. “మనం రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాం. సెప్టెంబర్‌లో ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. వర్షపాతంలో రెండంకెల లోటును చూసే ప్రమాదం ఉంది,” అని భారత వాతావరణ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. జూన్-సెప్టెంబర్ సీజన్‌లో సాధారణం కంటే 15 శాతం తక్కువగా, అంటే కేవలం 85 శాతం మాత్రమే వర్షపాతం నమోదు కావచ్చని ఆయన చెప్పారు. 2009 తర్వాత ఇదే అత్యల్ప వర్షపాతం కావడం గమనార్హం. వాతావరణ శాఖ తొలి అంచనాలో పేర్కొన్న 8% లోటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు కావడం ఆందోళన కలిగిస్తోంది. తూర్పు రాష్ట్రాలు మినహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని, దీనివల్ల సీజనల్ లోటు మరింత పెరుగుతుందని సదరు అధికారి వివరించారు. ఈ నెల చివరి నాటికి ఐఎండీ సెప్టెంబర్ నెల అధికారిక అంచనాను విడుదల చేసే అవకాశం ఉంది.

**తొందరగా వెనక్కి తగ్గుతున్న రుతుపవనాలు!**

వాయువ్య ప్రాంతాల నుంచి ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే కొన్ని రోజులు ముందే వెనక్కి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్తగా ఎలాంటి వాతావరణ వ్యవస్థ ఏర్పడకపోతే సెప్టెంబర్‌లోనే ఈ ఉపసంహరణ మొదలుకావచ్చని మరొక వాతావరణ శాఖ అధికారి తెలిపారు. సాధారణంగా జూన్‌లో ప్రవేశించే రుతుపవనాలు సెప్టెంబర్ 17 నుంచి వాయువ్య ప్రాంతాల నుంచి వెనక్కి తగ్గడం ప్రారంభించి, అక్టోబర్ మధ్యనాటికి దేశం పూర్తిగా వీడిపోతాయి.

# 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు25(ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని దాదాపు 40లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న రూ.15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన పోరాటానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు మద్దతుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు,యువత పెద్దసంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ చేస్తున్న పోరాటం కేవలం రాజకీయ పోరాటం కాదని,లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటమని అన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని పేర్కొన్నారు.బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు,తల్లిదండ్రులు,కళాశాలల



తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థుల చదువుకు ఆటంకాలు ఏర్పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇకనైనా విద్యార్థుల సమస్యలను తీవ్రంగా పరిగణించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఫీజు బకాయిల




సమస్య పరిష్కారం అయ్యే వరకు బీజేపీ ప్రజల తరఫున పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు చేపట్టిన నిరాహార దీక్షకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి నాయకులు,కార్యకర్తలు, యువత పెద్దసంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలపడం ద్వారా విద్యార్థుల సమస్యలపై తమ నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయి--బీజేపీ లడాయి..విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం ఆగదని తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.



# విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 రాజేంద్రనగర్ డివిజన్ నూతన కార్యవర్గం

## రాజేంద్రనగర్ డివిజన్ యూనియన్ అధ్యక్షులుగా అనిల్ కుమార్

**రాజేంద్రనగర్, ఆగస్టు25(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో టి జీ ఎస్పీడీసీఎల్ రాజేంద్రనగర్ డివిజన్ హెచ్ 82 నూతన కమిటీ నీ మంగళవారం సభ్యులు ఎన్నుకున్నారు.డివిజన్ ప్రెసిడెంట్ గా అనిల్ కుమార్, సెక్రెటరీగా సిద్ధులు , వైస్ ప్రెసిడెంట్ గా సుధాకర్ ,సీతారాం, రామకృష్ణ, నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ జి గోపాల్, వెంకటేష్ ,శ్రీధర్, జాయింట్ సెక్రటరీగా లక్ష్మణ్ ఎండి గౌస్, మల్లేష్, అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీగా వై లింగస్వామి, హెల్త్ సెక్రటరీగా జి జంగయ్య, సోషల్ నెట్వర్కింగ్ ఏ రాజు, లేడీ రిప్రజెంటివ్ జానకి, అన్నపూర్ణ లను సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు.రాష్ట్ర నాయకత్వం నూతన కమిటీకి నూతన కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది.ం

# రాత్రి వేళ ఒంటిరిగా నడుచుకుంటు వెలుతున్న నేపాల్ వాసి హత్య

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**



నాగేందర్ మాజి

అర్ధ రాత్రి దుండగుల దాడిలో బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ గోల్డెన్ హైట్స్ కాలనీలో నివాసం ఉంటున్న నేపాల్ వాసి నాగేందర్ మాజి (23) హత్యకు గురైనాడు. వివరాలను ఎస్ఐ సుమన్ వెల్లడించారు. నేపాల్ కు చెందిన నాగేందర్ మాజి, చంద్ర బుద్ధ భార్యభర్తలు. బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డెన్ హైట్స్ కాలనీ లో ఉంటున్నారు. సోమవారం రాత్రి 11.30 గంటల సమయంలో నాగేం దర్ మాజి గోల్డెన్ హైట్స్ కాలనీ ప్రణవ కన్స్ట్రక్షన్ వద్ద నుంచి ఫోన్ మాట్లాడుతూ, నడుచుకుంటు వెళుతున్నాడు. అదే సమయంలో వెనుకాల నుంచి యాక్టీవా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు య వకులు నాగేందర్ మాజి సెల్ ఫోన్ లాక్కొని అతనిపై దాడి చేశారు. ఈ దాడిలో నాగేందర్ మాజి తీవ్రం గా గాయపడ్డాడు. అక్కడిక్కడే మృతి చెందాడు. మంగళవారం ఉదయం రోడ్డు పక్కన పడి ఉన్న నాగేం దర్ మాజి మృతదేహాన్ని చూసిన స్థానికులు సమీపంలో ఉంటున్న అతని భార్య చంద్ర బుద్ధ, వారి బంధువులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ సుమన్ దర్యాప్తు చేస్తున్నారు.

**నిందితుల కోసం పోలీసుల గాలింపు :**

సోమవారం అర్ధరాత్రి ఒంటరిగా నడుచుకుంటు వెళుతున్న నేపాల్ కు చెందిన నాగేందర్ మాజి పై దాడి చేసి, ఆయన సెల్ ఫోన్ లాక్కున్న విషయంపై పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నారు. నాగేందర్ మాజి పై దాడి చేసిన చిత్రాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో లభ్యమైనాయని, వాటి ఆధారంగా నిందితుల కోసం టాస్క్ ఫోర్స్, ఎస్ఓటీ, పోలీసులు వేర్వేరుగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

# ఈ నెల 27 నుంచి అగ్రి బీఎస్సీ కోర్సులకు కౌన్సిలింగ్

## ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**



2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల 13 కళాశాలలోని బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీఎస్సీ (ఆనర్స్) హార్టికల్చర్, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సులలోని రెగ్యులర్ సీట్ల భర్తీకి మె దటి విడత కౌన్సిలింగ్ ఈ నెల 27వ తేదీ ప్రారంభం కానుందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఓ ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఉదయం 9:30 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభమౌతుందన్నారు. తొలి విడత కౌన్సిలింగ్ 29వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఎ పిసెట్- 2026 లో అర్హులై ఇప్పటికే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న బైపీసీ స్ట్రీమ్ అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్ కు హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఏ ఏ తేదీలలో ఏ ఏ ర్యాంకుల వారు కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్న వివరాలు వెబ్సైట్ లో పొం దుపరిచామని జానయ్య వివరించారు. కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు తీసుకురావాల్సిన ధృవ పత్రాలు తదితర వివరాలను వెబ్ సైట్ లో పెట్టడం జరిగిందన్నారు. పూర్తి సమాచారం కోసం www.pjtau.edu.in లో చూడాలని ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.



# సాయి కృష్ణ కాలనీలో సీసీ రోడ్డు పనుల కోసం తీసుకువచ్చిన ఛానెల్స్

బుద్వేల్ సాయి క్రిష్ణ కాలనీలో అర్ధాంతరంగా ఆగిపోయిన సీసీ రోడ్డు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి కొద్ది దూరం రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రోడ్డు వేసే సామాగ్రిని వదిహేను రోజుల క్రితం తీసుకుని వెళ్లి పోయాడు. స్థానికులు అధికారులను కలిసి విన్నవించుకోవడం, జోనల్ కమిషనర్ కాంట్రాక్టర్ తో మాట్లాడటం జరిగిన తర్వాత మంగళవారం రోడ్డు వేయడానికి కావాల్సిన సామాగ్రిని తీసుకువచ్చారు. ఈ రోడ్డు రూ.1.3 కోట్లతో చేపట్టనున్నారు. రోడ్డు పనులు జరిగేటప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉం డాలని స్థానికులు కోరుతున్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

# మంజూరైన రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలి

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు పలుగు చెరువు నరేందర్

మంజూరైన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు పలుగుచెరువు నరేందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాజేం ద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని స్థానిక నాయకులు భూపాల్ ముదిరాజ్ తో కలసి వినతి పత్రం అందజేశారు. హైదరూడ డివిజన్ జనప్రియ నుంచి ప్లైజెంట్ పార్క్ వెళ్లే మార్గంలో, హైదర్గూడ ప్రాంతంలో పలు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజురైనప్పటికి పనులు ప్రారంభించడం లేదన్నారు. ఆ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. రోడ్లు సరిగ్గా లేనందున ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.




వినాయక విగ్రహాల తయారీ దారులతో మాట్లాడుతున్న చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్

# వినాయక ప్రతిమల తయారీ దారులు మండపాల నిర్వాహకులకు దశల వారిగా విగ్రహాలను డెలివరీ చేయాలి

## చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

వినాయక ప్రతిమ లను తయారు చేసే వారు ఒకే రోజు అన్ని విగ్రహాలు డెలివరీ చేయకుండ దశల వారిగా మండపాల నిర్వాహకులకు వినాయక ప్రతిమ లను డెలివరీ చేసే విదంగా చర్యలు తీసుకోవాలని చాంద్రాయణగుట్ట ఏసీపీ సుదాకర్ సూచించారు. మం గళవారం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో 22 మంది వినాయక ప్రతిమలు తయారు చేసే వ్యాపారుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండ ఉండాలన్నా, కరెంటు తీగెల సమస్యలు లేకుండా ఉండాలన్నా విగ్రహాలను ఒకే తేదీ లో మండపాల నిర్వాహకులకు ఇవ్వకూడదన్నారు. దశల వారిగా విగ్రహాలను డెలివరీ చేయాలని సూచించారు. కాటేదాన్ పరిసర ప్రాంతాలల నుంచి మూడు వేల వినాయక ప్రతిమలు వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయని, ఒకే సారి వాటిని డెలివరీ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. విద్యుత్ తీగెలు కూడా తగిలే ప్రమాదం ఉం దన్నారు. అందుకే మండపాల నిర్వాహకులకు తేదీల వారిగా విగ్రహాలను ఇచ్చే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, డీఐ మక్సూద్ అలీ, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# మూసి రోడ్డుకు మోక్షం..గతుకుల నుంచి విముక్తి

**రాజేంద్రనగర్,ఆగస్టు25(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూఘాట్ నుంచి లక్ష్మీనగర్ వరకు మూసీ నది వెంట కొత్త రహదారుల నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి.ఏళ్లుగా గుంతలు,గతుకులతో అధ్వానంగా మారిన రహదారులపై ప్రయాణించేందుకు వాహనదారులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. బాపూఘాట్,లక్ష్మీనగర్ ప్రాంతాల్లో కొత్త రహదారుల నిర్మాణానికి జీహెచ్ఎంసీ భారీగా నిధులు కేటాయించి పనులను చేపట్టింది.మూసీ నది వెంట రాకపోకలకు అనువుగా ఉండేలా రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన చోట్ల రోడ్డు విస్తరణ,మరమ్మతు పనులను కూడా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం ఉన్న రహదారుల పరిస్థితిని పరిశీలించి దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల రహదారులు మరింత దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా హైడ్రా సహకారంతో నీటి మళ్లింపు కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రధాన రహదారులతో పాటు పరిసర ప్రాంతాల్లోని డ్రైనేజీ వ్యవస్థను కూడా పరిశీలించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మూసీ పరివాహక ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా కాలువలు,నీటి ప్రవాహ మార్గాలను శుభ్రపరిచే పనులకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఇక మూసీ వెంట ఉన్న మిగతా ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ప్యాచ్‌వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. దెబ్బతిన్న రహదారులను గుర్తించి తాత్కాలిక మరమ్మతులతో పాటు అవసరమైన చోట శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నారు.రోడ్ల నిర్మాణం,మరమ్మతు పనులు పూర్తయితే బాపూఘాట్ నుంచి లక్ష్మీనగర్ వరకు ప్రయాణించే వాహనదారులకు సౌకర్యం కలగడంతో పాటు స్థానిక ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.మూసీ పరివాహక ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న పనుల్లో భాగంగా రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణ పనుల సమయంలో వాహనదారులు, స్థానిక ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.మూసీ పరివాహక ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితో రాకపోకలు మెరుగుపడటమే కాకుండా వర్షాకాలంలో ఎదురయ్యే రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాల వద్ద నాయకులు, స్థానికులు

# ఉప్పర్‌పల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి ఒక అడుగు ముందుకు

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్ పల్లి బస్తీ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చుట్టు ప్రహరీగోడ నిర్మాణానికి ఒక అడుగు ముందుకు పడింది. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ. 19 లక్షలు మంజూరై రెండు సంవత్సరాలు గడుస్తున్న వివిధ కారణాల వల్ల పనులు ప్రారంభం కాలేదు. చాలా కాలం గా ఈ పరిస్థితి ఉండటంతో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపద్యంలో మంగళవారం స్థానిక నాయకులు పాఠశాల వద్దకు వచ్చి ప్రహరి నిర్మాణానికి పథక రచన చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ రోహిత్, కాంగ్రెస్ పార్టీ హైదర్షర్గీడ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు పొరెడ్డి ధర్మారెడ్డి, టీడీపీ నాయకులు సీహెచ్ వెంకట్రెడ్డి, శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు అయ్యాడపు భూపాల్ రెడ్డి, ఈ బుజంగం రెడ్డి, బొక్క మల్లారెడ్డి, గోనె సుమన్ రెడ్డి, వై. ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, దినేశ్ ముదిరాజ్, మహిళా నాయకురాళ్లు మద్ది అండాలు, సుజాత, పరిమళ తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# ఈ నెల 17న ఇందిరా పార్కు వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలి

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, ఫెన్షనర్ల కు రావాల్సిన అన్ని సౌకర్యాలు అందజేయాలని డిమాండ్ చేస్తు ఈ నెల 27న ఇందిరా పార్కు వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్, కో చైర్మన్ ఎస్ యాదయ్య ముదిరాజ్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బి యాదగిరి లు పిలుపు నిచ్చారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ధర్నా ను విజయవంతం చేయాలని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్మా కార్యక్రమం జరుగనుందన్నారు. పీఆర్సీ ని ఇవ్వాలని, ఆరు డీఏ లను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు పరచాలని, జీపీఎఫ్, టీఎస్ ఎల్, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను త్వరగా ఇవ్వాలని కోరుతు ఈ ధర్నా సాగనుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ సాదత్ అలీ, ప్రభాకర్, శ్రీనివాస్, సవిత, కీర్తి, ఐ బాబురావు, ఎంఎ నయీమ్, ఎస్కే నజీర్, ఎస్ రవీందర్ రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో రైస్ మిల్లర్ కేసు నమోదు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు25 (ప్రభాత ఉదయం)**





ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించిన కేసులో రైస్ మిల్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిల్లుల నుంచి ధాన్యం పక్కదారి పట్టిందని హైకోర్టు ఉత్తర్వులు మేరకు, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ కమీషనర్ అదేశాల మేరకు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ (ఎన్ఫోర్స్మెంట్) , కాలూర్ తిమ్మన్ దొడ్డి, రీజినల్ విజిల్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు , టెక్నికల్ అసిస్టెంట్లతో కలిసి కేటిదొడ్డి మండలం నందిన్నెలోని కమ్మిడిస్వామి రైస్ మిల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఈనెల. 17 న జిల్లా కలెక్టర్ కు సమర్పించిన నివేదిక ప్రకారం భారీగా ధాన్యం కొరత (తగ్గుదల) ఉన్నట్లు రూ.40.70 కోట్లకు పైగా ప్రభుత్వ బకాయిలు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామంలోని శ్రీకమ్మిడి స్వామి రైస్ మిల్లులు కేటాయించిన సీఎంఆర్ ధాన్యం దుర్వినియోగం అయినట్లు దర్యాప్తులో తేలింది. 2022-23 రబిబసీజన్లో కస్టమ్ మిల్లింగ్ కోసం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామంలోని శ్రీకమ్మిడి స్వామి రైస్ మిల్లుకు ప్రభుత్వం 1,425.520 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించింది. దీనికి బదులుగా 355.749 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రభుత్వానికి అందజేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో 1,069.771 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి బకాయి ఉన్నట్లు తేలింది. కాగ 2022-23 రబి సీజన్ కు సంబందించి 552.640 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లుల నుంచి పక్కదారి పట్టినట్లు సివిల్ సప్లయ్ అధికారులు గుర్తించారు. అలాగే 2024-25 ఖరీఫ్ సీజన్ కు 5,948.560మెట్రిక్ టన్నులు కేటాయించగా 1,079.664 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించగా 4,868.896 మెట్రిక్ టన్నులు పెండింగ్ లో ఉన్నాయి. మిల్లు నుంచి 4,315.240 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు అధికారుల విచారణలో తేలింది. అలాగే 2024-25 రభి సీజన్ కు 10,380.160 మెట్రిక్ టన్నులు మిల్లుకు కేటాయించగా 1,253.903 మెట్రిక్ టన్నులు మాత్రమే సీఎంఆర్ రైస్ అందించగా 9,126.257 మెట్రిక్ టన్నులు పెండింగ్ లో ఉన్నాయి. మిల్లు నుంచి 7,775.160 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు అధికారుల విచారణలో తేలింది.విధించిన గడువును వరకు పొడిగించినప్పటికీ, మిగిలిన సీఎంఆర్ ను మిల్లర్ ప్రభుత్వానికి అప్పగించలేదని అధికారులు తెలిపారు. తెలంగాణ సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ విమల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో రైస్ మిల్ ప్రాంగణంలో ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం నిల్వలు కూడ కనిపించలేదని అధికారులు వెల్లడించారు. దీంతో ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి పాల్పడినట్లు నిర్ధారించి చర్యలకు ఉపక్రమించారు. ఒప్పంద నిబంధనల 2022-23, 2024-25, 2024-25 సీజన్ కు సంబందించి 15,064.924 మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయి ఉన్నట్లు విలువతో పాటు 15,064.924 మెట్రిక్ టన్నుల రూ.40,70,82,947.00 ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు లెక్కించారు. ఈ వ్యవహారంపై శ్రీ కమ్మిడిస్వామి రైస్ మిల్ యజమాని కుర్వ వీరన్నపై కేటిదొడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.



## పాతపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు25 (ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, గ్రామ సర్పంచ్ మార్కశారద జనార్దన్ లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు ఉరుకుందు, వెంకన్న గౌడ్, రేషన్ డీలర్, తదితరులు పాల్గొన్నారు



## శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు: నీలం మధు ముదిరాజ్

**సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ పరీక్షలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగానికి ఎంపికైన భాస్కర్ కు సన్మానం... గతంలో తన కోచింగ్ కు సాయం చేసిన నీలం మధుకు ధన్యవాదాలు తెలిపిన భాస్కర్..**

**పటాన్ చెరు ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు కష్టపడి చదువుకుని శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం, పోమ్యా నాయక్ తండాకు చెందిన ధారావత్ భాస్కర్ యుపిఎస్సి నిర్వహించిన 'సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్' పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అసిస్టెంట్ కమాండెంట్ ఫలితాల్లో దేశంలోనే 58వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించారు. గతంలో భాస్కర్ కోచింగ్ నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నీలం మధు ముదిరాజ్ అతనికి సహాయం అందించడమే కాకుండా, శిక్షణ సమయంలోనూ నిరంతరం ప్రోత్సహించి చేయూతనందించారు.ఉన్నత ఉద్యోగానికి ఎంపికైన అనంతరం ధారావత్ భాస్కర్, ఈ రోజు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ను తన కార్యాలయంలో కలిసి తనకు అందించిన సహాయ సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సత్కరించారు . ఈ సందర్భంగా భాస్కర్ పట్టుదల, కష్టపడే తత్వాన్ని నీలం మధు అభినందిస్తూ అతడిని శాలువాతో సన్మానించారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వంలో అసిస్టెంట్ కమాండెంట్ లాంటి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమని, నేటి యువతకు భాస్కర్ ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.



## వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత

**వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్**

**కూకట్ పల్లి, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

వికలాంగులను సమాజంలో ఒకరిగా చూస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం, సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం -- వికలాంగుల సాధికారత (2026--2030) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం, సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం, విద్య, ఉపాధి, అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత, వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కుడా చేస్తా అని ఆయన అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు, నాయకులు నాగ భూషణ్, శ్రీనివాస్, మహేష్, రఫీక్, సుధాకర్, రవీందర్, అరుణ్, బాబ్జి, ప్రవీణ్, వాలంటీర్స్, వికలాంగుల, కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం శక్తి ఎన్క్లేవ్ లో భారీ కొండచిలువ సంచారం



**భయాందోళనలో కాలనీ వాసులు**

పటాన్ చెరు ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) : బొల్లారం డివిజన్ పరిధిలోని శక్తి ఎన్క్లేవ్ లో భారీ కొండచిలువ సంచారం చేస్తూ ఉండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. గత రాత్రి సమయంలో సుమారు పది అడుగుల పొడవు ఉన్న కొండచిలువ కాలనీలోని ఖాళీ ప్రదేశంలో సంచరించడం స్థానికుల కంట పడింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురి కావడంతో పాటు, మరిన్ని పాములు ఈ ప్రాంతంలో ఉండవచ్చని అనుమానిస్తున్నారు. శక్తి ఎన్క్లేవ్ కు ఆనుకుని ఉన్న కుడికుంట లో అనేక రకాల వ్యర్థ పదార్థాలు, ముఖ్యంగా చికెన్ వ్యర్థాలు, కుళ్ళిన గుడ్లు పారబోయడంతో వాటి కోసం ఇలాంటి సర్పాలు, విష కీటకాలు సంచరించడం పరిపాటిగా మారింది. శక్తి ఎన్క్లేవ్ ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నా ఆ కాలనీలో సంపూర్ణ రోడ్డు నిర్మాణం కానీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల సౌకర్యం లేదు. ఈ విషయాన్ని కాలనీ వాసులు అటు అధికారులు, ఇటు రాజకీయ నాయకులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం చేయకపోగా,తమ కాలనీ అభివృద్ధికి కనీస నిధులు కేటాయించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీ లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.


# నోటీసులు అందుకున్న ఓటర్లు ఈ కేంద్రాలలో సరిచేసుకోవచ్చు

**బుద్వేల్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

సర్ కార్యక్రమంలో నోటీసులు అందుకున్న ఓటర్లు ఈ నెల 27 నుంచి జరుగబోయే హియరింగ్ కార్యక్రమాలలో పాల్గొని తమ ఓటు కు సంబందించిన దృవ పత్రాలు సమర్పించి ఓటు హక్కును పదిలపరచుకోవలని రాజేంద్రనగర్ తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ గా ఉన్న బొమ్మ రాములు తెలిపారు. అందుకోసం 27న వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ లోని మహిళా భవనంలో మూడు పోలింగ్ బూత్లకు సంబందిం చి ఓటర్ల నుంచి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో 14 పోలింగ్ బూత్లకు సంబందించి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాస్త్రీపురం కింగ్స్ కాలనీలోని ఎక్సల్ ఎడ్జ్ స్కూల్ ఆవరణలో 39 పోలింగ్ బూత్లకు సంబందించిన ఓటర్లనుంచి విడతల వారిగా దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాటేదాన్ టీఎన్జవోస్ కాలనీలో 18 పోలింగ్ బూత్లకు సంబందించి నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి దృవ పత్రాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గణేశ్నగర్ పొదుపు సంఘం ఆవరణలో ఐదు పోలింగ్ బూత్ లకు సంబందించి నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి దృవ పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు

**అత్తాపూర్ సర్కిల్ పరిధిలో...**

నోటీసులు అందుకున్న మ్యాపింగ్ చేసుకోని ఓటర్లు,



అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏ ఈ ఆర్ ఓ మల్లయ్య



రాజేంద్రనగర్ తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ బొమ్మ రాములు

పేర్లు తప్పులున్న ఓటర్లు ఈ నెల 27 నుంచి ఏర్పాటు చేసిన కేంద్రాలలోకి వెళ్లి సరైన దృవ పత్రాలు అందజేసి ఓటును ఉండేలా చూడాలని అతాపూర్ సర్కిల్ ఉప కమిషనర్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ మల్లయ్య తెలిపారు. బుద్వేల్ అంగన్ వాడీ స్కూల్, కాటేదాన్ మహిళా భవనం, హసన్ నగర్ నూరానీ మసీదు, బాబుల్ రెడ్డినగర్ ప్రభుత్వ పాఠశాల, హసన్ నగర్ అక్సర్ ఎ మసీదు, అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం, హైదర్‌గూడ వార్డు కార్యాలయం, చింతల్మెట్ ప్రభుత్వ పాఠశాలలో బీఎల్ఎ లు అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సరైన దృవ పత్రాలు అందజేసి ఓటు ను పదిలం చేసుకోవాలన్నారు.



## సిలిండర్ గ్యాస్ లీకై పూరి గుడిసె దగ్ధం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు25 (ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణాజీ రావు అనే ఇంటిలో మంగళవారం సిలిండర్ గ్యాస్ లీక్ అయి పూరిగుడిసె దగ్ధమైంది. బాధితుడు కృష్ణాజీ రావు తెలిపిన కథనం మేరకు.. గద్వాల పట్టణం దౌదరిపల్లిలోని పూరి గుడిసెలో నివసిస్తున్న కృష్ణా జీ రావు మేకలకాపరి కావడంతో మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఇంట్లో ఉన్న కృష్ణాజీ రావు భార్య జమ్ములమ్మ పూరి గుడిసెలో వంట చేస్తుండగా అకస్మాత్తుగా సిలిండర్ గ్యాస్ నుంచి పైపు ఊడి బయటకు మంటలు లేచాయి. ప్రమాదాన్ని గమనించిన జమ్ములమ్మ అకస్మాత్తుగా గుడిసెలో నుంచి బయటికి రావడంతో ప్రాణాపాయం తప్పినట్లయింది.అప్పటికే గ్యాస్ లీక్ అయిన సమయంలో గుడిసెకు అంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన చుట్టు పక్కల వారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినా అప్పటికే గుడిసె పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలోని రూ.లక్షా యాభై వేల రూపాయాలు, కొంత బంగారం ఆభరణాలు, బియ్యం, బట్టలు తదితర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. దీంతో ఆ కుటుంబం ఉన్న నివాసం కోల్పోయి రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వార్డు కౌన్సిలర్ జగదీష్ కోరారు. రెవెన్యూ అధికారులు పంచనామ నిర్వహించారు.



## మియాపూర్‌లో ఘనంగా శ్రీ హేమ దుర్గా మాత ఆలయ 26వ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు, అభిషేకాలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ**

**కూకట్ పల్లి,ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ హేమ దుర్గా మాత అమ్మవారి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. బండి రమేష్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్ర సాదాలను పంపిణీ చేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బండి రమేష్ దంపతులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై హేమ దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో 400 వందల మంది విద్యార్థులకు బ్యాగుల పంపిణి

**పేద విద్యార్థులకు అండగా నిలవాలి : మండల విద్యాధికారి రవిందర్ రాజు**

**కూకట్ పల్లి, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం)**

యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయితనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో నోటీసులకు ఓటర్లు జవాబు ఇచ్చే విషయంలో రాజకీయ పార్టీల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు సహకరించాలి

## సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 25 (ప్రభాత ఉదయం) :**

ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో ఓటర్లకు ఇచ్చిన నోటీసులకు సమాచారం ఇచ్చేలా వారిని ప్రోత్సహించడంలో రాజకీయ పార్టీల నాయకులు బూత్ లెవెల్ ఏజెంట్లు గతంలో మాదిరిగానే సహకారమంద చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం కిస్మత్ పూర్ లోని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సర్ పై రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 3, 88,278 ఓటర్లు ఫైనల్ కాగా అందులో 1, 96,570 మంది ఓటర్లకు వివిధ బికారణాల చేత నోటీసులు అందజేస్తున్నామన్నారు వారిలో 99,396 మంది ఓటర్లు మ్యాపింగ్ సరిగ్గా చేయని వారు ఉన్నారని తెలిపారు. వివిధ తప్పులు రాసిన ఓటర్లు 96,676 మంది ఉన్నట్లు సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**ఈ నెల 27న వార్డు సభలు:**

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సర్కిల్ కు ఆరు చొప్పున ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఈ నెల 27 న వార్డు సభలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్కడ డ్రాఫ్ట్ ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందన్నారు. నోటీసులు అందుకున్న వారు ఏం చేయాలో చెప్పడం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.



కిస్మత్‌పూర్‌లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, బీ ఎల్ ఏ లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**నోటీసులు అందుకున్న వారికి అవగాహన కల్పించాలి :**

నోటీసులు అందుకున్న ఓటర్లకు రాజకీయ పార్టీల నాయకులు , బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన కల్పించి సరైన ధృవ పత్రాలు జతచేసి బూత్ లెవల్ ఆఫీసర్లకు వారికి ఇచ్చిన తేదీలలో అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్దకు వచ్చి వాటిని సమర్పించుకున్నట్లయితే వారి ఓటుకు వాటిని జత చేసి పంపించడం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒక్కొక్క సర్కిల్ లో ఆరు కేంద్రాల్లో నోటీసులకు సమాధానాలు తీసుకోవడానికి బూత్ లెవల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటార న్నారు. ఓటర్లకు కేటాయించిన తేదీలలో వారికి కేటాయించిన ప్రాంతానికి, వారికి ఇచ్చిన సమయానికి వచ్చి తగిన ఆదారాలు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లు బి సురేందర్ రెడ్డి, ఎల్ పి మల్లయ్య, బొమ్మ రాములు, బి సుమన్ రావు, జి లక్ష్మా రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, కె అమర్ లింగం గౌడ్, సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు హేమ సుదర్శన్ జిల్లోజు, సామ ఇంద్రపాల్ రెడ్డి, ఎన్ ధనుంజయ, వీర్లపల్లి నవీన్ కుమార్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు25 (ప్రభాత ఉదయం)**

ప్రతీ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని కొండపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి అన్నారు. గద్వాల మండలం కొండపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, ఏఎపిసి చైర్మన్ అలివేలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దర్శెల్లి, ఉప సర్పంచ్ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు మద్దిలేటి,హనుమయ్య, లక్ష్మీ,అనిత తదితరులు పాల్గొన్నారు.



## పాల్వాయి ఓట్లను తిరిగి పాల్వాయి పంచాయతీ పరిధిలోకి చేర్చాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు25 ( ప్రభాత ఉదయం)**

మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులతో కలిసి మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆర్. ఎల్లప్ప మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీరాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాల్వాయి గ్రామానికి చెందిన 140 ఓట్లను పావనం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్ 191కు బదిలీ చేయడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాల్వాయి నుంచి పావనం పల్లికి సుమారు 5 కిలోమీటర్ల దూరం ఉండటంతో ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకోవడం గ్రామస్థులకు ఎంతో కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఓట్లు ఇతర పంచాయతీకి మారడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో కూడా పలు అడ్డంకులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కావున, రాబోయే ఎంపీటీసీ ఎన్నికల నాటికైనా ఈ 140 ఓట్లను తిరిగి పాల్వాయి గ్రామంలోని బూత్ నంబర్లు 180, 189, 190 పరిధిలోకి మార్చాలని రెవెన్యూ అధికారులను కోరారు.



## వ్యక్తి అనుమానస్పద మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు25(ప్రభాత ఉదయం)**

గద్వాల మండలం అనంతపురం గ్రామ శివారులో అశోక్ (45) అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. గుంటూరు జిల్లాకు చెందిన అశోక్ గత కొన్నేళ్లుగా అనంతపురం ఉంటూ కొత్తగా నిర్మించే ఇండ్లకు(అరలు) నిర్మిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుని ఒంటిపై గాయాలు ఉన్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు గద్వాల రూరల్ పోలీసులు సమాచారం అందించగా.. పోలీసులు అక్కడి చేరుకుని సంఘటన స్థలాని పరిశీలించి మృతదేహాని జిల్లా ఆసుపత్రి మార్చురికి తరలించారు. అయితే మృతుడికి గుంటూరు జిల్లాకు చెందిన ఒక మహిళతో వివాహం జరిగిందని,ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో ఇద్దరు వేరువేరుగా నివసిస్తున్నట్లు, ఈ మేరకు బతుకు దెరువుకోసం గద్వాల జిల్లాకు వచ్చినట్లి గ్రామస్తులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఉచిత పథకాలకు వ్యతిరేకం

### వాటితో ఆర్థికంగా తీరని నష్టం

### విద్యావైద్యంలనేఉచితంగా ఇవ్వాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు,ఆగస్ట్25 ప్రభాత ఉదయం)**

మరోసారి ఉచిత పథకాలపై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పేశారు వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. నెల్లూరు జిల్లా వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వెంకయ్య నాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు తీసుకెళ్లారని అన్నారు. తన ఎదుగుదలలో ఈ ప్రాంత ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలకు తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అయినా, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలైనా ఉచిత పథకాలను నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రజలకు ఉచితంగా అందించాల్సింది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలని వెంకయ్య నాయుడు అన్నారు. పేదలకు మాత్రమే అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వెంకయ్య నాయుడు అన్నారు. దేశ ఆర్థిక, మౌలిక రంగాల్లో పురోగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు..



## అధైర్యపడకండి..అండగా ఉంటాను..

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


**పటాన్ చెరు, ఆగస్టు 25( ప్రభాత ఉదయం) :**

జెపికాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ రైల్వే భూముల అంశంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,స్థానిక ప్రజాప్రతినిధిగా తాను అండగా ఉంటానని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నిర్వాసితులకు భరోసా అందించారు. సోమవారం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ నేతృత్వంలోని నిర్వాసితుల బృందం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి న్యాయం చేయాలంటూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి బండలగూడలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న నిరుపేద ప్రజల నివాసాలను రైల్వే భూముల పేరుతో సంబంధిత అధికారులు ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయడం తగదని అన్నారు. ఈ అంశంపై సంబంధిత రైల్వే అధికారులతో చర్చించడంతోపాటు, అవసరమైన పక్షంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## 16వ వార్డులో డ్రైనేజీ కాలువపై

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు25(ప్రభాత ఉదయం)**



16వ వార్డులో కబ్జాకు గురైన డ్రైనేజీ

గద్వాల పట్టణ మున్సిపల్ అధికారుల పక్షపాత వైఖరిపై గద్వాల ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల గద్వాల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగిస్తున్నామంటూ ఒకవైపు జేసీబీలతో ఎంక్రోచ్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధికారులు, మరొక వైపు ప్రత్యక్షంగా కళ్లెదుటే కనిపిస్తున్న ఆక్రమణలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లో షాపుల ముందున్న చిన్న చిన్న మెట్లను కూడా వదలకుండా కూల్చివేస్తున్న అధికారులు, 16వ వార్డులో ప్రైవేటు ఆసుపత్రి సమీపంలో డ్రైనేజీ కాలువను పూర్తిగా కబ్జా చేసి నిర్మించిన షాపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు నిలదీస్తున్నారు. డ్రైనేజీ కాలువపై అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా నెలలు గడుస్తున్నా స్పందన లేకపోవడం వెనుక భారీగా "ముడుపుల సెటిల్మెంట్లు" జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యుల నిర్మాణాలపై ప్రతాపం చూపుతూ, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారుల తీరు మారాలని, అందరికి ఒకటే న్యాయం చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదు చేసిన నిరాశే... పైగా ఫిర్యాదుదారుడిపై దాడి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు25 (ప్రభాత ఉదయం)**

దీర్ఘకాలిక, అపరిష్కృత సమస్యలకు పరిష్కారం దొరుకుందని ఎంతో ఆశగా ప్రజావాణికి వస్తున్న వారికి నిరాశే మిగులుతున్నది. ప్రజా సమస్యలను స్వీకరించి పరిష్కరించి.. అర్జీదారుల్లో భరోసా నింపాల్సిన అధికారులు..కంటి తుడుపు చర్యగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్వీకరించిన దరఖాస్తులకు పరిష్కారం చూపడం లేదు. ఫలితంగా ప్రజావాణిపై నమ్మకం లేకనే కార్యక్రమంపై ఫిర్యాదుదారులు ఆసక్తి చూపడం లేదు. సమస్యల పరిష్కారం కొరకు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపెట్టక ఆర్జీదారులు ఇబ్బందులు గురవుతున్నారు.ప్రజావాణి ఫిర్యాదు లకు తక్షణమే పరిష్కారం చూపాల్సి న బాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఉన్నతాధికారులను అనేక సమావేశాలలో మండల స్థాయి అధికారులకు సూచించిన పరిష్కరించడంలో విఫలమయ్యారని ఫిర్యాదుదారులు అరోపిస్తున్నారు. కేటి దొడ్డి మండలం, కుచినెర్ల గ్రామంలో రహదారి ఆక్రమణకు గురైందని, ఈ విషయంలో జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ రోడ్డు సమస్యపై గతంలో అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి శాశ్వత పరిష్కారం లభించలేదని వారు వాపోయారు. రోడ్డు స్థలానికి సంబంధించిన అధికారిక లేఅవుట్/మ్యాప్ మరియు గతంలో అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులు అలాగే ఉన్నాయి. ఈ వివాదం తీవ్రరూపం దాల్చి గతంలో తమపై దాడికి పాల్పడారని జరిగిందని, గాయపడిన వారు పేర్కొన్నారు. రెవెన్యూ,పంచాయతీ అధికారులు వెంటనే కుచినెర్ల గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన జరపాలని కోరారు. ప్రభుత్వ రికార్డులు మరియు లేఅవుట్ ప్రకారం రోడ్డు హద్దులను సర్వే చేసి, ఆక్రమణలను వెంటనే తొలగించాలని కోరారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608